## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము
## 2020-21 డిప్లొమా కోర్సుల ప్రవేశము

| | 2020-21 డిప్లొమా కోర్సులలో ప్రవేశమునకు ఆన్‌లైన్ ధరఖాస్తు చేయువారికి సూచనలు |
|---|---|
| 1. | ఆన్‌లైన్ ధరఖాస్తు మాత్రమే అంగీకరించబడుతుంది మరి ఏ ఇతర ఫార్మాట్లలో ధరఖాస్తు పత్రములు ఆమోదింపబడవు మరియు అటువంటి ధరఖాస్తులు తిరస్కరించబడును. పోస్ట్ ద్వారా కాని కొరియర్ ద్వారా కాని మరియు వ్యక్తిగతంగా కాని ధరఖాస్తులు స్వీకరించబడవు. |
| 2. | అభ్యర్ధి క్రోమ్ లేదా ఫైర్ ఫాక్స్ (chrome / fire fox) బ్రౌజర్స్‌ను మాత్రమే ఆన్‌లైన్ ధరఖాస్తు పత్రమును పూరించుటకు ఉపయోగించాలి. |
| 3. | అభ్యర్ధి మొదటగా www.pjtsau.edu.in వెబ్‌సైట్‌కు వెళ్ళి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ (One Time Registration) పేజి పూర్తిచేయాలి. **అభ్యర్థులు వారి వ్యక్తిగత మొబైల్ నంబరు, లేక తల్లిదండ్రుల మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడిలను మాత్రమే ధరఖాస్తులో పొందుపరచాలి కానీ ఇతరుల మొబైల్ నంబర్‌లను అంటే Internet centres, Online centres మరియు స్నేహితుల మొబైల్ నంబర్‌లను ఇవ్వకూడదు.** |
| 4. | అభ్యర్ధి సూచనలను, అర్హత ప్రమాణాలను పూర్తిగా చదివి అర్థం చేసుకున్న తరువాత (click here to download) ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రమును పూరించాలి. ముందుగా సూచనల పత్రమును ప్రింట్ తీసుకొని చదివినట్లయితే సూచనలకనుగుణంగా దరఖాస్తు పత్రమును పూరించవచ్చును. |
| 5. | ముఖ్యమైన తేదీలు |
| | ఎ. ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకొనుటకు ప్రారంభ తేది: 16-09-2020, 10.00 AM<br>బి. ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకొనుటకు ముగింపు తేది: 16-10-2020, 4.00 PM |
| 6. | అభ్యర్థులు అన్ని వివరాలను సమకూర్చుకున్న తరువాత మాత్రమే ధరఖాస్తును పూరించాలి. ఆన్‌లైన్ ధరఖాస్తును పూరించిన తరువాత డ్రాఫ్ట్ పత్రమును సేవ్ చేసుకొని అడ్మిషన్ పూర్తి అయ్యేవరకు ఉంచుకోవాలి. |
| 7. | అభ్యర్ధి తన అర్హతలన్నింటిని నిర్ధారించుకున్న తరువాత మాత్రమే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రమును సమర్పించవలెను. ఇది అభ్యర్ధి యొక్క బాధ్యత. |
| 8. | ఆన్‌లైన్ ధరఖాస్తును పూర్తిచేసిన తర్వాత (ధరఖాస్తు రుసుము చెల్లించిన తర్వాత) అభ్యర్థులు ఒక ధరఖాస్తు సంఖ్యను పొందుతారు, ఈ సంఖ్య మిగిలిన దశలన్నింటికి మరియు భవిష్యత్తులో ప్రత్యుత్తరములకు ఉపయోగపడుతుంది. |
| 9. | ఆన్‌లైన్ ధరఖాస్తు పత్రము (ధరఖాస్తు రుసుము చెల్లించిన తర్వాత) ఒకసారి సమర్పించిన తరువాత ఏ విధమైన మార్పులు అంగీకరింపబడవు. |
| 10. | ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన Certificates మాత్రమే తనిఖీ (verification) సమయంలో పరిగణించబడును. ఎటువంటి అప్‌లోడ్ చేయని ఇతర పత్రములను పరిగణించబడవు. |
| 11. | అభ్యర్ధి తన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను (3.5 సెం.మీ X 4.5 సెం.మీ) స్కాన్ చేసుకొని JPEG/JPG/PNG ఫార్మాట్‌లలో ఉంచాలి. దీని సైజ్ 1 MB మించి ఉండకూడదు. |
| 12. | అభ్యర్ధి తన సంతకము (3.5 సెం.మీ X 4.5 సెం.మీ) స్కాన్ చేసుకొని JPEG/JPG/PNG ఫార్మాట్‌లలో ఉంచాలి. దీని సైజ్ 1 MB మించి ఉండకూడదు. |

| | |
|---|---|
| 13. | అప్‌లోడ్ చేయవలసిన ప్రతి పత్రాలను లేదా సర్టిఫికెట్స్‌ను తప్పనిసరిగా JPEG/JPG/ PNG ఫార్మాట్‌లలో స్కాన్ చేసి ఉంచాలి. అప్‌లోడ్ చేయవలసిన ప్రతి పత్రములు/సర్టిఫికెట్స్ సైజు 1 MB మించి ఉండకూడదు. |
| 14. | స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసిన ధృవీకరణ పత్రములు |
| | a. ఎస్.ఎస్.సి. లేదా తత్సమానమైన మార్కుల జాబితా |
| | b. తెలంగాణ పాలిసెట్-2020 ర్యాంక్ కార్డ్ మరియు హాల్ టికెట్ |
| | c. నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు Study మరియు Bonafide సర్టిఫికెట్స్ |
| | d. బదిలీ సర్టిఫికెట్ (Transfer Certificate) |
| | e. పాఠశాల గ్రామీణ ప్రాంతానికి (Non-Municipal Area Study certificate) చెందినదని ప్రధానోపాధ్యాయునితో (Head Master) ధృవీకరణ పత్రము (Form - I) |
| | f. కుల ధృవీకరణ పత్రము (బి.సి./ఎస్.సి/ఎస్.టి. లు ఐతే) |
| | g. స్వాభావికమైన అంగవైకల్యము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged) |
| | h. చిల్డ్రన్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సనల్ (CAP) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము |
| | i. ఎన్.సి.సి. ధృవీకరణ పత్రము (NCC Certificate) |
| | J. క్రీడ మరియు ఆటలలో (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయిలో) ధృవీకరించిన పత్రము (Sports and Games Certificates) |
| 15. | ఏ అభ్యర్థి అయినా ఉద్దేశపూర్వకంగా ఎటువంటి తప్పుడు సమాచారాలను ఇచ్చినట్లు లేదా తప్పుడు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసినట్లు కనుగొనబడితే వారి ధరఖాస్తు పత్రములు తిరస్కరించబడును. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. తెల్ల కాగితాలను, నకిలీ మరియు తప్పుడు పత్రాలను అప్‌లోడ్ చేసినచో అటువంటి ధరఖాస్తులను తిరస్కరించబడును. |
| 16. | ధరఖాస్తు చేయుటకు చెల్లించవలసిన రుసుము:<br>ఓ.సి మరియు బి.సి. కులాలకు చెందిన అభ్యర్థులు రూ. 1100/-లను, యస్.సి./యస్.టి. కులాలకు మరియు పి. హెచ్. చెందినవారు రూ. 600/- లను చెల్లించవలసి ఉంటుంది. అభ్యర్థి క్రెడిట్‌కార్డు / డెబిట్ కార్డు / నెట్ బ్యాంకింగ్ మొదలగు వాటిలో ఏదైనా ఒకటి ఎన్నుకొని ఆప్షన్ ద్వారా ఆన్‌లైన్ సూచనలను పూర్తిచేస్తూ ధరఖాస్తు రుసుము చెల్లించవచ్చు. |
| 17. | అభ్యర్థి ఒకసారి ధరఖాస్తుకు చెల్లించిన రుసుము ఎట్టి పరిస్థితులలో తిరిగి ఇవ్వబడదు. |
| 18. | ధరఖాస్తుకై నిర్ణీత ఫీజ్ చెల్లించి, విజయవంతంగా ఆన్‌లైన్ ధరఖాస్తును సమర్పించిన తరువాత అన్ని పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవాలి. (PDF ఫార్మాట్‌లో సమర్పించిన పత్రములు మరియు ధరఖాస్తు పత్రము). కౌన్సిలింగ్‌కు హాజరయ్యేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు డౌన్‌లోడ్ చేసిన ధరఖాస్తును కూడా తీసుకొని రావాలి. |
| 19. | ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రము సమర్పించినంత మాత్రాన సీట్లు పొందినట్లుగా భావించరాదు. |
| 20. | అభ్యర్థి తన ధరఖాస్తు పత్రములలో ఏ ఏ విషయములైతే తెలుపుతారో ఆ సమాచారం మాత్రమే కంప్యూటర్‌లో పొందుపరచబడతాయి. అందుకని అభ్యర్థులు ధరఖాస్తు పత్రమును సమర్పించేటప్పుడు, అప్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి. |
| 21. | అభ్యర్థి అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్స్ యొక్క ఒరిజినల్ కాపీలను తప్పక అడ్మిషన్ సమయంలో / కౌన్సిలింగ్ సమయంలో / Certificates తనిఖీ సమయంలో తనతో తీసుకొనిరావలెను. |

| | |
|---|---|
| 22. | ధరఖాస్తును అప్‌లోడ్ చేసుకున్న తరువాత ఎటువంటి ప్రత్యుత్తరాలకు అవకాశము లేదు. అందుచే అభ్యర్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. |
| 23. | **విశ్వవిద్యాలయము ఎప్పటికప్పుడు సమాచారమును వెబ్‌సైట్‌లో పొందుపరుస్తుంది అందుచేత, అడ్మిషన్ మరియు కౌన్సిలింగ్‌లకు సంభంధించిన సమాచారము కొరకు ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ (www.pjtsau.edu.in) మాత్రమే చూడగలరు.** |
| 24. | **కౌన్సిలింగ్ విధానము మరియు వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ( www.pjtsau.edu.in ) 16-10-2020 నాడు పొందుపరచడం జరుగుతుంది.** |
| 25. | మార్గదర్శక సూత్రములలో పొందుపరచని సమాచారముకై అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్‌ను సంప్రదించగలరు. **ఫోన్ నెంబర్లు: 7205746946 మరియు 7205834435,**<br>10 am - 7 pm (సోమవారము నుండి శనివారము వరకు).<br>**ఈ-మెయిల్:** pjtsauadmission@gmail.com |

**ఎస్. సుధీర్ కుమార్**
**రిజిస్ట్రార్**